క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

సోమల: మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూపర్‌వైజర్ మాధవి తెలిపారు. తుడుంవారిపల్లె(ఎస్సీ), పెద్ద ఉప్పరపల్లె(బీసీ), ఫిరంగులగుట్ట (ఎస్టీ)కి రిజర్వ్ అయినట్లు చెప్పారు. స్థానికులై ఉండి అర్హులు మే 13 తేదీలోగా సీడీపీఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

మార్కెట్ల పనులు ముమ్మరం

పలమనేరు: పలమనేరు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని క్యాటిల్‌ఫామ్ ఇంటిగ్రేటెడ్ టమాట మార్కెట్, వీకోట మండలం శివునికుప్పం మార్కెట్ పనులు ముమ్మురంగా సాగుతున్నట్టు ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి తన కార్యాలయంలో శనివారం తెలిపారు. ఈ పనులకు సంబంధించిన భూమి బదలాయింపు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను కలిశామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ కార్యదర్శి సంజీవకుమార్ పాల్గొన్నారు.

25 కుట్టుమిషన్ల పంపిణీ



కుట్టుమిషన్‌లు పంపిణీ చేస్తున్న దేవదాస్

బైరెడ్డిపల్లి: చిత్తూరు జోయాలుకాస్ సంస్థ వారి సహకారంతో బైరెడ్డిపల్లె జోసెఫ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో శనివారం 25 మంది పేద మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. జోయాలుకాస్ సంస్థ మేనేజర్ దేవదాస్ మాట్లాడుతూ మహిళలు కుట్టుమిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం ఎస్ ఎస్ఎస్ డైరెక్టర్ మనోహర్, షార్జానా, జోసెఫ్ కాన్వెంట్ సిస్టర్ లిని, టైలరింగ్ శిక్షకురాలు మనిలినా, ఫాదర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

సోమల: ఆవులపల్లె పంచాయతీ ఎగువ దళితవాడలో అధికారులు పౌరహక్కులపై శనివారం సాయంత్రం అవగాహన కల్పించారు. వ్యక్తిగత స్వేచ్ఛకు ఎవరూ భంగం కలిగించరాదని, అలా కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని చెప్పారు. సమాజంలో అందరూ సమానమేనని, కుల వివక్షతకు తావు లేదని స్పష్టం చేశారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీడీఓ నాగరాజ, డీటీ ప్రకాష్ బాబు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ గణేష్, వీఆర్‌ఓ వెంకటరమణ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ



శాంతిపురం: సోగడబల్ల ప్రాథమిక పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వసుధైక కుటుంబం సొసైటీ సభ్యులు బహుమతులను అందించారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తరగతుల వారి ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు, షీల్డులను అందజేశారు. వసుధైక కుటుంబం సభ్యులు ఆవుల రవీంద్ర కుమార్, సత్యవాణి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య



ప్రగతి పత్రాలు అందుకున్న తల్లిదండ్రులు

కుప్పంరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్యని అడవిబూదుగూరు హరిజన వాడ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం చిట్టిబాబు అన్నారు. శనివారం విద్యార్థుల ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు అందజేశారు. ఉపాధ్యాయులు నాగమ్మ, ఉదయ, కమిటీ చైర్మన్ దివ్య భారతి పాల్గొన్నారు.

రావణ వాహనంపై మృత్యుంజయేశ్వరుడు

చౌడేపల్లె: స్థానిక బజారువీధిలో వెలసిన అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన శనివారం రాత్రి స్వామి వారు రావణ వాహనంపై పురవీధుల్లో విహరించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

పలమనేరు: పట్టణంలోని రెండు పరీక్ష కేంద్రాల్లో శనివారం జరిగిన నవోదయ ప్రవేశపరీక్ష ప్రశాంతంగా జరిగింది. 281మంది హాజరుకావాల్సి ఉండగా 247మంది హాజరైనట్టు ఎంఈఓ లీలారాణి తెలిపారు.

నవోదయ పరీక్షలకు 119 హాజరు

చౌడేపల్లె: చౌడేపల్లె ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన నవోదయ పరీక్షలకు 133 మంది హాజరు కావాల్సి ఉండగా 119 మంది హాజరైనట్లు ఎంఈఓ కేశవరెడ్డి తెలిపారు.

జగనన్న పాలనపై టీడీపీ వాళ్లూ సంతృప్తి

- పీపుల్స్ సర్వేలో పలమనేరుకు 16వ స్థానం
- వైఎస్సార్‌సీపీ కుటుంబసభ్యులకు ధన్యవాదాలు
- పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ



కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకుంటున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, నేతలు

పలమనేరు: జగనన్న సంక్షేమ పాలనలో అర్హులైన టీడీపీ వాళ్లు సైతం సంతృప్తిగా ఉన్నారని, జగనన్నే మా భవిష్యత్తులో ఈ విషయం తేటతెల్లమైందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు పీపుల్స్ సర్వేలో పలమనేరు నియోజకవర్గం రాష్ట్రంలోనే 16వ స్థానంలో నిలిచినందున పార్టీ శ్రేణులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో 1.4లక్షల కుటుంబాలను పలకరించగా 96,462 కుటుంబాలు ప్రభుత్వ పాలనపై సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. తాను గడప గడపకు వెళ్లినప్పుడు 90శాతం కుటుంబాలు ఎలాంటి సమస్యలు లేవని ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. అర్హులైన టీడీపీ సానుభూతి పరులు సైతం తమకు ఈ ప్రభుత్వంలో మేలు జరిగిందని తమ ఇంటికి స్టిక్కర్ వేయాలని కోరడమే దీనికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలోనే 16వ స్థానం రావడానికి కృషి చేసిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అనుబంధ విభాగాలు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం రాజంపేట పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ మేము ప్రజలకు మేలు చేసుంటే ఓటేయండిని ధైర్యంగా చెప్పిన రాజకీయనేత ఎక్కడాలేరన్నారు. అది జగనన్నే అని కొనియాడారు. టీడీపీ నాయకులు నాలుగేళ్లుగా నిద్రపోయి ఇప్పుడు వచ్చి ప్రభుత్వంపై జనానికి చెడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, ఎంపీపీలు రోజా, రెడ్డెప్ప, రాష్ట్ర కార్యదర్శులు రంగన్న, కన్వీనర్లు జాఫర్, బాలాజీనాయుడు, బాగారెడ్డి, మోహన్‌రెడ్డి, బాలగురునాథ్, నేతలు రాజారెడ్డి, చంద్రన్న, ప్రహ్లాద, తమీమ్, బాబు, కార్తీక్, శ్రీరాములు రెడ్డి, చలపతి రెడ్డి, కమాల్, రఘునాథ్, రహీంఖాన్, మండీ సుధా, కోదండరామయ్య వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్న శేషవాహనంపై కోనేటిరాయుడి చిద్విలాసం



చిన్నశేష వాహనంపై కోనేటిరాయుడు

గంగవరం: మండలంలో టీటీడీ అనుబంధ పుణ్యక్షేత్రం కీలపట్ల కోనేటిరాయస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. శుక్రవారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవగా ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం శ్రీదేవి భూదేవి సమేత కోనేటిరాయస్వామి ఉదయం చిన్న శేషవాహనంపై వేంచేసి భక్తులను కటాక్షించారు. అడుగడుగునా భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. రాత్రి హంస వాహనంలోకి వేంచేసిన శ్రీవారు గ్రామం మాడ వీధుల్లో విహరించి తిరిగి ఆస్థాన మండపానికి చేరుకున్నారు.

జెడ్పీ చైర్మన్ దంపతులకు ఆశీర్వాదం



దంపతులను ఆశీర్వదిస్తున్న పురోహితులు

వి.కోట: మరిన్ని ఉన్నత పదవులను స్వీకరించి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వందేళ్లు వర్ధిల్లాలని తిరుత్తణి రాజరాజేశ్వరీ దేవస్థాన పురోహితులు శనివారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసుల దంపతులను ఆశీర్వదించారు. పత్రపల్లి కొత్తూరులోని జెడ్పీ చైర్మన్ నివాసానికి పురోహితులు విచ్చేశారు. ఈ సందర్భంగా దంపతులను ఆశీర్వదించారు.

సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి



మాట్లాడుతున్న తహసీల్దార్, ఎంపీపీ

సోమల: మండలంలోని ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషిచేస్తామని ఎంపీపీ ఈశ్వరయ్య, తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ అంబేడ్కర్ భవన నిర్మాణానికి స్థలం చూపాలని కోరారు. అలాగే మండలంలో అర్హులైన నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు భూ పంపిణీలో సాగు భూమిని కేటాయించాలని అధికారులను కోరారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఎంపీడీఓ నాగరాజ, డిప్యూటీ తహసీల్దార్ ప్రకాష్‌బాబు, కమిటీ సభ్యులు మొగలీశ్వరయ్య, సర్పంచ్ రెడ్డప్ప, గంగులప్ప, శివమణి, ప్రకాష్ పాల్గొన్నారు.

సెలవుల్లో బయటకు పంపొద్దు

రొంపిచెర్ల: వేసవి సెలవులలో విద్యార్థులను ఒంటరిగా ఎక్కడికి పంపొద్దని బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీరాములు అన్నారు. ఆయన శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు లోకనాథరెడ్డి, కృష్ణయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అవాంచనీయ ఘటనలకు పాల్పడితే కేసులు

పలమనేరు: పట్టణంలో నేడు జరిగే గంగచాటు సందర్భంగా ఎవరైనా అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే కేసులు తప్పవని సీఐ చంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. గంగచాటు జరిగే గుండుబావి ప్రాంతంతో పాటు గంగమ్మను ప్రతిష్ఠించి ఊరేగింపుగా వెళ్లే మార్గాల్లో సీసీ కెమెరాలున్నాయని తెలిపారు. గంగచాటు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ప్రకటనలో సూచించారు.

ఎంపీ నిధులతో మౌలిక వసతులు



మాట్లాడుతున్న అలీమ్‌బాషా, నరసింహప్రసాద్

పుంగనూరు: రాజంపేట పార్లమెంటు సభ్యులు, పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి విడుదల చేసిన రూ.కోటి రూపాయలతో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. శనివారం మున్సిపల్ సమావేశాన్ని కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ వీధి వ్యాపారుల మార్కెట్ ఏర్పాటుకు రూ.40 లక్షలు కేటాయించామన్నారు. అలాగే పట్టణంలోని ఇందిరా సర్కిల్‌లో వ్యాపారులకు అనువుగా ఉండేందుకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతామని తెలిపారు. అలాగే ఎంపీ వార్డు బాటలో వచ్చిన సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వైద్యబృందంచే వార్డుల వారీగా శిబిరాలు ఏర్పాటు చేసి, సేవలు అందిస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేంద్ర, సీఆర్ లలిత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ విద్యార్థుల ప్రతిభ

పలమనేరు: ఇంటర్ ఒకేషనల్ పరీక్ష ఫలితాల్లో పలమనేరు ఎస్సీ జూనియర్ కళాశాల హాస్టల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్టు స్థానిక ఏఎస్‌డబ్ల్యూఓ షకీల శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లైవ్ స్టాక్ మేనేజ్‌మెంట్ అండ్ డెయిరీ కోర్సులో భవాని 962 మార్కులతో టాపర్‌గా నిలించిందని తెలిపారు. ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులో అశోక్ 901 మార్కులను సాధించనట్టు తెలిపారు. వీరికి ఏఎస్‌డబ్ల్యూఓ, వసతిగృహ సంక్షేమ అధికారిణి రమాదేవి అభినందనలు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పుంగనూరు: గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని రకాల పనులు ఉపాధి హామీ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన బండ్లపల్లెలో ఉపాధి పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో పనులపై చర్చించారు. కూలీల సమస్యల గూర్చి తెలుసుకున్నారు. పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వరి, ఏపీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం..

ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సమావేశాన్ని ఎంపీడీఓ రాజేశ్వరి , పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజు, శ్రీనివాసులు, అశోక్, చిన్నప్ప పాల్గొన్నారు.

పాలమందలో వైఎస్సార్ కంటి వెలుగు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సదుం: పాలమందలో శనివారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. 60 సంవత్సరాలు నిండిన వారికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్టు చెరుకువారిపల్లె పీహెచ్‌సీ డాక్టర్ గిరీషా తెలిపారు. 86 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఏడుగురిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. 28 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. ఆప్తమాలిక్ అసిస్టెంట్ పెంచలయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు నీలకంఠ, ఉదయభాస్కర్, జానకి, భాగ్యలక్ష్మి, సీహెచ్‌ఓ నాసీఫా పాల్గొన్నారు.


పేదల హృదయాల్లో చెరగని ముద్ర



మాట్లాడుతున్న నేతలు

చౌడేపల్లె: పేదల హృదయాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ తెలిపారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, గృహసారథులు, నేతలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 7 నుంచి 29 వరకు నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు అందరి భాగస్వామ్యంతో విజయవంతమైందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కల్యాణ్ భరత్, రెడ్డిప్రకాష్, శంకర్ నారాయణ పాల్గొన్నారు.

వేడుకగా నరసింహ జయంతి



అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

పుంగనూరు: పట్టణంలోని పలు ఆలయాలలో శనివారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఏడూరు వద్ద గల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నరసింహ జయంతిని పురస్కరించుకుని హోమాలు, పూజలు నిర్వహించారు. అలాగే విరూపాక్షి మారెమ్మను నవ ధాన్యాలతో ప్రత్యేకంగా అలంకరించి రాహుకాల పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివార్లకు నెయ్యి దీపాలు వెలిగించి, చలిపిండి, పెరుగన్నంతో మొక్కులు చెల్లించుకున్నారు.

ఆధునిక సాంకేతికతపై అవగాహన



సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

సదుం: స్థానిక సీఎల్‌ఆర్‌సీ భవనంలో ఆచార్య ఎన్‌జీ రంగా వర్సిటీ, కృషి విజ్ఞాన కేంద్రం, వాటర్ షెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. కేవీకే ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ మల్లీశ్వరి రైతులకు కొత్తవంగడాలు, పంటల సాగులో ఆధునిక సాంకేతికతపై అవగాహన కల్పించారు. ఆరు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం ముగిసింది. ముగింపు సమావేశానికి వాటర్ షెడ్ అడిషినల్ పీడీ ఉమావాణి హాజరై శిక్షణలో పాల్గొన్న అరవై మంది రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ ఎల్లప్ప, శాస్త్రవేత్తలు సుధారాణి, చందన, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, వాటర్ షెడ్ పీఓ శోభారాణి పాల్గొన్నారు.

జగన్ లేకుంటే రాక్షస పాలనే!



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

- 1.45 కోట్ల ఇళ్లను సందర్శించడం ఓ రికార్డు
- గొడవలను ప్రోత్సహిస్తున్న టీడీపీ
- ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: జగనన్న ముఖ్యమంత్రి కాకుంటే రాష్ట్రంలో రాక్షస పాలనే సాగేదని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భరత్ అన్నారు. శనివారం కుప్పం పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముందుగా 1.1 కోట్ల మంది జగనన్న పాలనకు మిస్డ్‌కాల్ ద్వారా మద్దతు తెలిపినందుకు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు 1.45 కోట్ల కుటుంబాలను సందర్శించి అభిప్రాయం సేకరించడం ఓ రికార్డుగా అభివర్ణించారు. అదేవిధంగా జగనన్న పాలనకు మద్దతుగా మిస్డ్‌కాల్ ఇచ్చి 1.1 కోట్ల మంది మద్దతు నిలవడం గొప్ప విషయం అన్నారు. కుప్పంలో 77,323 కుటుంబాలు ఉండగా, 58 వేల కుటుంబాలను సందర్శించామన్నారు. అదే విధంగా 55 వేల మంది మిస్డ్‌కాల్‌గా ద్వారా మద్దతు పలికారన్నారు. రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో కుప్పం 51వ స్థానాన్ని పొందడం మా పనితీరుకు నిదర్శనమన్నారు.

కుప్పం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్?

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రలోభ పెట్టి గెలిచిన కంచర్ల శ్రీకాంత్‌ను కుప్పం ఇన్‌చార్జిగా చంద్రబాబు నియమించారని, కుప్పం టీడీపీకి తగ్గుతున్న ప్రజాభిమానాన్ని చూసి చంద్రబాబు కుప్పం నుంచి తప్పుకుని శ్రీకాంత్‌కు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెడతారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు చెప్పారు. ఈ శ్రీకాంత్ చంద్రబాబు తరహాలోనే ప్రజలను రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ప్రతి కుప్పం పర్యటనలోనూ అల్లర్లు సృష్టిస్తారు. అదే తరహాలో శ్రీకాంత్ పయనిస్తున్నట్లు విమర్శించారు. ప్రశాంత కుప్పంలో అలర్ల ద్వారా లబ్ధిపొందాలను టీడీపీ చూస్తోందని విమర్శించారు. ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో తప్పక టీడీపీకి బుద్ధిచెబుతారన్నారు. దాడులపై ఎస్పీ, డీఎస్పీలకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ ఏడీ ఎస్ శరవణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, నేతలు మురుగేష్, బుల్లెట్, చంద్రారెడ్డి, పెద్దన్న, శ్రీనివాసమూర్తి, రవి పాల్గొన్నారు.

రాజన్న క్యాంటీన్ తనిఖీ

కుప్పం: పట్టణంలో నూతనంగా ప్రారంభించిన రాజన్న క్యాంటీన్ భోజనం నాణ్యత, రుచిని ఎమ్మెల్సీ భరత్ తనిఖీ చేశారు. స్థానిక పూల మార్కెట్ ఎదురుగా ఉదయం టిఫిన్, గంగమ్మ ఆలయం ఎదుట మధ్యాహ్న భోజనం రెండు చోట్ల భోజనాల సరఫరా అద్భుతంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: బాగా చదువుకుని, ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్సీ భరత్ విద్యార్థులకు సూచించారు. శనివారం సాయంత్రం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన 'ఉద్యోగ విజయోత్సవ' కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ విశ్వనాథరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ మాట్లాడుతూ, ఇటీవల కళాశాల ప్రాంగణంలో రాయల్ ఎన్‌ఫీల్డ్, వీల్స్ ఇండియా నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 111 మంది విద్యార్థులు కళాశాల నుంచి ఎంపిక కావడం శుభసూచకమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అనంతరం ఉద్యోగం పొందిన విద్యార్థులను అభినందించారు. ఆర్టీఓ శివయ్య, ఆర్జేడీ నిర్మల్‌కుమార్, ద్రావిడ వర్సిటీ మురళీకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు విజయవంతం



పులిచెర్ల(కల్లూరు): మాట్లాడుతున్న ఎంపీపీ



రొంపిచెర్ల : మాట్లాడుతున్న ఎంపీపీ, నేతలు

పులిచెర్ల(కల్లూరు): మండలంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం వందశాతం విజయవంతమైందని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. నేటితో పూర్తయిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఆయన తెలిపారు. పులిచెర్లలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీల కతీతంగా అన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారన్నారు. జెడ్పీటీసీ మురళీధర్, రెడ్డీశ్వరరెడ్డి, ఎన్ ఎస్ రెడ్డి ప్రకాష్, ముర్వత్ బాషా, నాగరాజ ప్రసాద్, సర్పంచ్ రాణెమ్మ, నటరాజ, ఎంపీటీసీ పోకల చంద్ర, విజయకుమార్, దామోదర్, ప్రభాకర్, సైపుల్లా, ఆనంద, క్రిష్ణమూర్తి, శ్రీనివాసులు రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగిరెడ్డి, కలాం, కేశవులు నాయుడు పాల్గొన్నారు.

ప్రజల మద్దతు జగనన్నకే!

రొంపిచెర్ల: ప్రజల మద్దతు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి అన్నారు. శనివారం రొంపిచెర్లలో విలేకరులతో మాట్లాడారు. జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో మండలంలో 8,757 కుటుంబాలను కలిసి ప్రభుత్వ పనితీరుపై అందరి అభిప్రాయలు తెలుసుకున్నామన్నారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి సహకారంతో మండలాన్ని ఆదర్శవంతంగా తయారు చేస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీటీసీలు రమణమ్మ, సిరాజున్నీసా, సర్పంచ్‌లు ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, హేమలత, జీవలత, సుధారాణి, ప్రసాద్‌నాయుడు, గృహసారథుల కన్వీనర్ కరీముల్లా, సురేంద్రనాయుడు, నాగరాజ, చిన్ననాగరాజ, సునీల్‌నాయుడు పాల్గొన్నారు.

నాడు–నేడు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ

సోమల: కందూరు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను ఎంపీపీ ఈశ్వరయ్య శనివారం పరిశీలించారు. ఐదు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు జరుగుతున్నట్లు హెచ్‌ఎం హరినాథరెడ్డి తెలిపారు. సర్పంచ్ మసూద్, పీసీ కమిటీ చైర్మన్ గాలి సురేష్, వైఎస్సార్‌సీపీ నేత రామనారాయణ పాల్గొన్నారు.

పనులను త్వరితగతిన పూర్తిచేయాలి..

నాడు నేడు పనులను త్వరిగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ నాగరాజ ఆదేశించారు. శనివారం ఎంఆర్సీ కార్యాలయంలో ఎంఈఓ కేశవపిళ్లైతో కలిసి నాడు–నేడు పనులు జరుగుతున్న పాఠశాలల హెచ్‌ఎంలతో సమీక్ష నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధరం నాయుడు, సీఆర్పీ, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



పాతకురవపల్లెలో విగ్రహ ప్రతిష్ఠలో గ్రామస్తులు

రొంపిచెర్ల: మండలంలోని పాతకురవపల్లెలో మూడు ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదపండితులు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ముత్యాలమ్మ, గంగమ్మ, ఈరబాలమ్మ ఆలయాలను రూ.10 లక్షల స్వంత నిధులతో నిర్మించుకున్నారు. ఈ ఆలయాలలో శనివారం, ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ చేసి ఉత్సవాలు చేస్తున్నారు. ఆలయాలకు ప్రత్యేక అలంకరణ చేసి వేదమంత్రాలతో పూజలు చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

చౌడేపల్లె: మండలంలోని గడ్డంవారిపల్లె పంచాయతీ యల్లంపల్లెలో పేకాటాడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రవికుమార్ శనివారం తెలిపారు. అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా వారి నుంచి రూ.3,220 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.